# గెలుపు ఖాయం.. మెజార్టీయే లక్ష్యం

- బీఆర్‌ఎస్‌కు అండగా సబ్బండవర్గాలు
- సీఎం కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి
- సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి
- పాలకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

దేవరుప్పుల, నవంబర్ 2: దేశంలో ఎక్కడాలేని విధంగా సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రజలంతా బీఆర్‌ఎస్‌కు అండగా ఉన్నారని, ఈ ఎన్నికల్లో విజయం ఖాయమైనా మెజార్టీపై దృష్టి పెట్టాలని పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని కోలుకొండ, సింగరాజుపల్లి కేంద్రాలుగా గురువారం పార్టీ కార్యకర్తలతో ఆయన సమీక్షా సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు దేవరుప్పుల మండలంలో సాగు, తాగునీరు లేక ప్రజలు నానా ఇబ్బందులుపడ్డారని, రైతులు, కూలీ లు ఉపాధి కోసం వలసబాట పట్టారని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ సహకారంతో మండలంలోని యశ్వంతాపూర్, కోలుకొండ వాగులపై ఎనిమిది చెక్‌డ్యామ్‌లు నిర్మించడంతో సాగు నీటి సమస్య పరిష్కారమైందన్నారు. 18 కిలోమీటర్ల మేర వాగు జీవనదిని తలపిస్తున్నదని ఎర్రబెల్లి తెలిపారు.



సింగరాజుపల్లిలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి

ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ వివక్షకు గురికాగా, పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అన్నివర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. మరోవైపు దేవాదుల రిజర్వాయర్ ద్వారా చెరువులు నింపుతున్నామని, రెండు పంటలకు సాగునీరు అందుతున్నదని వివరించారు.

### గెలుస్తున్నామనే ధీమా వీడి కష్టపడి పనిచేద్దాం

ఈ ఎన్నికల్లో మన విజయం ఖాయమైనప్పటికీ ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి మెజార్టీ పెంచేలా కృషి చేయాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మనం చేసిన పనులు ర్చబండ వద్ద చర్చకు పెట్టాలని, మనం అందించిన సంక్షేమ ఫలాలు లబ్ధిదారులకు గు ర్తుకు చేయాలన్నారు. దేవరుప్పుల మండలాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపాను, ఓట్లడిగే హక్కు మనకే ఉందన్నారు. అడ్రస్ లేని కాంగ్రెస్ పార్టీ నేతలు ఎన్నికలు రావడంతో ప్రజల వద్దకు వస్తున్నందున ప్రజలు ప్రశ్నించాలన్నారు. బూత్ లెవల్లో పనిచేస్తున్న నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి బీఆర్‌ఎస్ పార్టీకి, కారు గుర్తుకు ఓటేసేలా చూడాలన్నారు. ఈ 20 రోజులు మనకు కీలకమని, అనుక్షణం కార్యకర్తలు ఎన్నికలే లక్ష్యంగా పనిచేయాలని ఎర్రబెల్లి కోరారు. మండల, గ్రామ స్థాయి నాయకుల సూచనలు పాటించాలన్నారు. ఇంకా అభివృద్ధి చేయాల్సిన పనులు ఉంటే దయన్న పక్షాన మీరే హామీ ఇవ్వండి.. పూర్తి చేసే బాధ్యత తను తాను తీసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, మండల ఇన్‌చార్జి మనోహర్‌రావు, నాయకులు పల్లా సుందరరాం రెడ్డి, చామల విక్రంరెడ్డి, లింగాల రమేశ్ రెడ్డి, కత్తుల విజయ్‌కుమార్‌రెడ్డి, బస్వ మల్లేశ్, ధరావత్ రాంసింగ్, కొల్లూరు సోమయ్య, చింత రవి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి, పక్కన పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు

# కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి

- కరెంటు కోతలు, స్కాంలు, భూకబ్జాలకు కేరాఫ్ హస్తం పార్టీ
- సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం
- ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి

ఏటూరునాగారం, నవంబర్ 2 : 60 సంవత్సరాలుగా సంక్షేమాన్ని పట్టించుకోని కాంగ్రెస్ ఓట్ల కోసం గ్రామాల్లోకి వస్తే తరిమి కొట్టాలని బీఆర్‌ఎస్ ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో ఓట్లు అడిగే హక్కు ఒక బీఆర్‌ఎస్‌కే ఉందన్నారు. కాంగ్రెస్ అంటే కరెంటు కోత, స్కాంలు, భూ కబ్జాలు, గూండాయిజం, అరాచకాలు అన్నారు. అలాంటి పార్టీ నుంచి వచ్చిన నేతలకు ఓట్లు అడిగే హక్కులేదన్నారు. మండలంలోని రొయ్యూరు, శంకరాజుపల్లి, ముల్లకట్ట, అల్లంవారిఘనపూర్, చెల్పాక, బానాజీ బంధం, దొడ్ల కొత్తూరు, షాపల్లి, రామన్నగూడెం, రాంనగర్ గ్రామాల్లో నాగజ్యోతి గురువారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. మహిళలు బతుకమ్మ, మంగళహారతిలతో స్వాగతించారు. ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ తెలంగాణ కోసం చావు అంచుల వరకు వెళ్లింది కేసీఆర్ మాత్రమేనన్నారు. ఇప్పుడున్న పగటి వేషగాళ్లతో అయ్యేది ఏమీ లేదన్నారు. గతంలో ఎన్నోసార్లు అభివృద్ధికి పాటు పడని వారికి అవకాశం ఇచ్చారని, ఈసారి తనకు ఓటు వేసి అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానన్నారు. సుధీర్ఘంగా పాలించిన కాంగ్రెస్ పోడు భూములకు పట్టాలు ఇవ్వలేకపోయిందని, తెలంగాణ ప్రభుత్వం పోడు భూములకు పట్టాలు ఇవ్వడమే కాకుండా రైతు బంధు కూడా అమలు చేస్తున్నదన్నారు. గిరిజనేతరులు సాగు చేస్తున్న పోడు భూములను కూడా బీఆర్‌ఎస్ ప్రభుత్వం మాత్రమే సర్వే చేసిందన్నారు. గిరిజనేతరులు సాగు చేసుకుంటున్న భూ ములకు పట్టాలు ఇస్తామని కాంగ్రెస్, బీజేపీ ఎన్నడూ అనలేదన్నారు. రాష్ట్ర ప్రజలను ఆదుకున్నది.. సాదుకున్నది కేసీఆర్ మాత్రమే నన్నారు. వృద్ధులు, దివ్యాంగులకు పింఛన్లు ఇచ్చి కుటుంబంలో వారి గౌరవ విలువలను పెంచడం జరిగిందన్నారు. మీ బిడ్డగా ఇండ్లు లేని వారంతా ఇండ్లు నిర్మించుకున్న తర్వాతనే తాను ఇల్లు కట్టుకుంటానన్నారు. బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు మాట్లాడుతూ బడే నాగజ్యోతిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోని వచ్చిన తర్వాత తెల్ల రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం వస్తాయన్నారు. గ్రామాల్లో రోడ్లు వేసుకున్నామన్నారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీటిని అందిస్తున్నట్లు తెలిపారు. కేసీఆర్ అమలు చేసిన పథకాలు ప్రతి గడపకు చేరాయని తెలిపారు. ఎలాంటి అవినీతి అక్రమాలు జరగకుండా అమలు చేస్తుందన్నారు. ఇండ్లు లేని వారికి గృహలక్ష్మి పథకం కింద అందజేస్తున్నదన్నారు. ప్రచారంలో రోడ్లు భవనాల శాఖ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్, జడ్పీ కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ, ఎంపీపీ అంతటి విజయ, పార్టీ మండల అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్, ఎంపీటీసీలు కోట నర్సింహులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వాగ్దానాలను నమ్మొద్దు

- మోసపోతే గోసపడుతం
- పని చేసే ప్రభుత్వానికే పట్టంకట్టాలి
- ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్
- మున్సిపాలిటీలో 8 వార్డుల్లో విస్తృత ప్రచారం
- బీఆర్‌ఎస్‌కు నీరాజనం పట్టిన ప్రజలు



ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

మహబూబాబాద్/మహబూబాబాద్ రూరల్, నవంబర్ 2 : కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను ప్రజలు నమ్మొద్దని, ఆ పార్టీ అధికారంలో ఉన్న 55ఏళ్లలో ప్రజలకు చేసిందేమీ లేదని బీఆర్‌ఎస్ మహబూబాబాద్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. గురువారం ఆయన మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు నుంచి ఎనిమిది వార్డుల్లో, బేతోలు గ్రామంలో చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఫరీద్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా వార్డుల్లో ప్రజలు శంకర్‌నాయక్‌కు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తన ప్రాణాలను ఫణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, రెండుసార్లు సీఎంగా చేసిన కేసీఆర్‌ను మరోమారు గెలిపించాలని కోరారు. సబ్బండ వర్గాల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. ప్రతి కార్యకర్త రెండు ఓట్లు వేయించడమే టార్గెట్‌గా పెట్టుకుంటే తాను సులువుగా గెలుస్తానన్నారు. రైతులకు 24 గంటల కరంట్, పేదింటి ఆడబిడ్డల పెండ్లికి కల్యాణలక్ష్మి పథకం ద్వారా రూ.లక్షా 116, రైతుబంధు, రైతుబీమా, ఆసరా పింఛన్లు ఇస్తున్న బీఆర్‌ఎస్‌ను మళ్లీ గెలిపించుకొని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు.పార్టీ కోసం పని చేసే కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. ఇన్ని రోజులు ఎక్కడా కనిపించని కాంగ్రెస్ నాయకులు ఎన్నికలు రాగానే గ్రామాల్లో తిరుగుతూ బీఆర్‌ఎస్‌పై విషం చిమ్ముతున్నారని ఆరోపించారు. తెలంగాణ రాక ముందు ఇక్కడ ఏ విధంగా ఉందో.. ఇప్పుడు ఎలా ఉందో ప్రజలు తెలుసుకుని వచ్చే ఎన్నికల్లో తీర్పు ఇవ్వాలనాన్నరు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో చెప్పిన ఆరు గ్యారెంటీలకు వారెంటీ లేదన్నారు. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తే గడి దొర చెప్పిన విధంగానే పాలన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గద్దె రవి, ప్రధాన కార్యదర్శి గోగుల రాజు, పట్టణ యూత్ అధ్యక్షుడు యాళ్ల మురళీధర్‌రెడ్డి, చిట్యాల జనార్దన్, ఒకటో వార్డు ఇన్‌చార్జి సుధగాని మురళి, ఏఎంసీ వైస్ చైర్మన్ గుండా రాజశేఖర్, కర్పూరపు గోపి, శంకర్, కౌన్సిలర్లు బండి ఇందిరావెంకన్న, జ్యోష్ణాశివకుమార్, చల్లాల ఉమాయాకయ్య, దార యాదగిరిరావు, షేక్ ఖాదర్‌బాబా, రాంజీనాయక్, సంతోష్, ఇన్‌చార్జిలు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌తోనే దివ్యాంగుల సంక్షేమం

- హ్యాట్రిక్ ప్రభుత్వంలో పింఛన్ రూ.6016కు పెంపు
- ఎమ్మెల్యే రెడ్యానాయక్
- కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రూ.వందలోపే పింఛన్లు
- దివ్యాంగుల సంస్థ రాష్ట్ర చైర్మన్ వాసుదేవరెడ్డి
- మరిపెడలో దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం



మాట్లాడుతున్న దివ్యాంగుల సంస్థ సహకార చైర్మన్ వాసుదేవరెడ్డి

మరిపెడ, నవంబర్ 2 : దివ్యాంగులను మానవతా దృక్పథంతో ఆదుకొని అండగా నిలిచింది కేసీఆర్ ప్రభుత్వమేనని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. గురువారం మరిపెడ మున్సిపల్ కేంద్రంలో నియోజకవర్గ స్థాయి దివ్యాంగుల ఆత్మీయ సమావేశం మండల అధ్యక్షుడు యాదగిరి అధ్యక్షతన నిర్వహించగా, దివ్యాంగుల సంస్థ రాష్ట్ర చైర్మన్ వాసుదేవరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో మొక్కుబడిగా అందజేసే పింఛన్లను సీఎం కేసీఆర్ తొలుత రూ.3016, తర్వాత రూ.4016 పెంచారని, మూడోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రూ.6016 అందజేయనున్నట్లు తెలిపారు. అంధులకు బ్రెయిలీ లిపిలో ఉచితంగా పాఠ్యపుస్తకాలు, జా సాఫ్ట్‌వేర్‌తో కూడిన ల్యాప్‌టాప్‌లు, బ్లైండ్ స్టిక్స్‌ను పంపిణీ చేస్తున్నామన్నారు. గ్రూప్స్‌కు ప్రిపేరవుతున్న విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ ఇప్పిస్తున్నట్లు చెప్పారు. దివ్యాంగులకు వెన్నుదన్నుగా నిలిచేందుకు రాయితీపై రుణాలు మంజూరు చేస్తుందని, 3 శాతం నుంచి 5శాతానికి రిజర్వేషన్లు పెంచి ప్రోత్సహిస్తున్నదన్నారు. అర్హులైన రూ.లక్షా25వేల విలువైన స్కూటీలను వందశాతం రాయితీపై అందిస్తామన్నారు. పెళ్లిళ్ల సమయంలో కల్యాణలక్ష్మి ద్వారా రూ.లక్షా116తోపాటు ప్రోత్సాహకంగా రూ.లక్షా25వేలు అందజేయనున్నట్లు తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గంలో 5610 మందికి దివ్యాంగుల పింఛన్ అందుతున్నదన్నారు. తమకు అండగా నిలుస్తున్న సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని ఈ సందర్భంగా దివ్యాంగులు తీర్మానం చేశారు. దివ్యాంగుల సంస్థ రాష్ట్ర చైర్మన్ వాసుదేవరెడ్డి మాట్లాడుతూ.. బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రూ.వందల్లోనే దివ్యాంగులకు పింఛను ఇస్తూ, వివక్షకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రధాని సొంతరాష్ట్రం గుజరాత్‌లో దివ్యాంగులకు రూ.600 అందజేస్తుండగా, బీజేపీ పాలిత రాష్ట్రం ఉత్తరప్రదేశ్‌లో రూ.వెయ్యి, కాంగ్రెస్ పాలిత రాష్ట్రం ఛత్తీస్‌గఢ్‌లో రూ.200కు మించి పింఛన్లు ఇవ్వడం లేదన్నారు. సుదీర్ఘకాలం పాటు అధికారంలో ఉన్న జాతీయ పార్టీలు రాష్ట్రానికి ఓ తీరున పింఛన్లు అందజేస్తూ దివ్యాంగులను చిన్నచూపు చూస్తున్నాయని మండిపడ్డారు. అనారోగ్యంతో అవస్థలు పడుతున్న దివ్యాంగులపై మానవత్వం చూపని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు వారి ఉసురు తగులుతుందన్నారు. మూడోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలో వచ్చాక రూ.6016 అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, ఎంపీపీలు బాలూనాయక్, గుగులోత్ అరుణారాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదారవీంద్రనాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ సింధూరాకుమారి, మండల అధ్యక్షులు రామసహాయం సత్యనారాయణరెడ్డి, నున్న రమణ, సంకినేని మంగపతిరావు, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ విద్యాసాగర్, కోటిలింగం, రామనాథం, దిగజర్ల శ్రీనివాస్, పానుగోత్ రాంలాల్, గంధసిరి అంబరీష, ఉప్పల నాగేశ్వర రావు, పానుగోత్ వెంకన్న, కిషన్ పాల్గొన్నారు.